ANN తెలుగు

Follow: @ANNTELUGU

REGISTERED NUMBER APTEL/2014/58382

12-03-2026

మహా పత్రిక

తిరుపతి, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 74 పేజీలు-04 వెల-రూ.6

PUBLISHED FROM TIRUPATI | HYDERABAD గురువారం WWW.EPAPER.MAHAADAILY.COM

ప్రమాణస్వీకారంతోనే..

షాకిచ్చిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా

తెలుగులోనే పూర్తిగా ప్రమాణం

సీఎం రేవంత్ సహా పలువురు మంత్రులు హాజరు

గతంలో రాష్ట్రమంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేసిన శుక్లా

హైదరాబాద్, మహా : తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ నివాసం లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ నూతన గవర్నర్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, శాసనసభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అయితే ఇతర గవర్నర్ల మాదిరిగా కాకుండా ప్రతాప్

మిగతా 2లో

టాప్ న్యూస్



స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

- లోక్‌సభలో విపక్షాలపై అమిత్ షా ఫైర్

02



పద్ధతి మారకుంటే కాంగ్రెస్‌తో కటీఫ్

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

02

నటి హన్సిక విడాకులు

- నాలుగేళ్ల వివాహ బంధానికి ఎండ్ కార్డ్

02

మోదీ కొత్త అస్త్రం

ఎంపీలు, ఎమ్మెల్యేలకు మెగా షాక్

పునర్విభజనతో సంబంధం లేకుండా.. మహిళా రిజర్వేషన్లు?

చట్టం అమలుపై కేంద్రం కీలక నిర్ణయం

ఈ సమావేశాల్లోనే బిల్లు పెట్టే అవకాశం

తెలంగాణలో 40 మంది మహిళా ఎమ్మెల్యేలు

ఏపీలో 58 మంది మహిళా ఎమ్మెల్యేలు

హైదరాబాద్, మహా :

దేశ రాజకీయ ముఖచిత్రాన్ని ప్రధాని మోదీ మార్చేయబోతున్నారు. పునర్విభజన అనంతరం మహిళల కోసం అదనపు సీట్లు పెంచి, మహిళా రిజర్వేషన్లు అమలుచేయాలని నిర్ణయించగా.. ఇపుడు మరో సంచలనానికి రెడీ అయినట్లు ఢిల్లీలో వినబడుతోంది. మహిళా రిజర్వేషన్ల చట్టం పై కేంద్ర కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు వినబడుతోంది. నియోజకవర్గాల పునర్విభజనకు మందే ఈ చట్టాన్ని అమలు చేయాలన్న సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని సవరించి ఏప్రిల్ 2వ తేదీ వరకూ జరగనున్న బడ్జెట్ మలి విడత సమావేశాల్లోనే మహిళా రిజర్వేషన్ చట్టం సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు కేంద్రవర్గాల్లో చర్చ జరుగుతోంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రం ఈ మేరకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్రం తాజా నిర్ణయంతో అనేకమంది నేతల భవితవ్యాన్ని, భవిష్యత్తును మార్చేయనుంది. ఉత్తరప్రదేశ్ ఎన్నికలను పరిగణనలోకి తీసుకుని, రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికలు లక్ష్యంగా మోదీ కొత్త అస్త్రం బయటకు తీసినట్లు కనబడుతోంది.

తెలంగాణలో 40 మంది మహిళా ఎమ్మెల్యేలు

మహిళా రిజర్వేషన్ బిల్లు అమల్లోకి వస్తే చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగనుంది. తెలంగాణలో ప్రస్తుతం 119 శాసనసభ స్థానాలు ఉండగా వీటిలో 40 సీట్లు మహిళలకు కేటాయించాల్సి ఉంటుంది. లోక్ సభకు 17 స్థానాలు ఉంటే సుమారు 5లేదా 6 సీట్లు మహిళలకు దక్కనున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ లో 175 శాసనసభ స్థానాలు ఉంటే ఇందులో మహిళలకు సుమారు 58 సీట్లు, 25 లోక్ సభ స్థానాల్లో 8 మహిళలకు దక్కనున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన జరగకున్నా మహిళా రిజర్వేషన్లు 2029లో అమలుచేస్తే నేతల కథే మారిపోనుంది. ఇక పునర్విభజనలో జరిగి సీట్లు పెరిగితే మాత్రం నేతలకు స్థానాలు మారినా అవకాశాలు దక్కే అవకాశముంది. మోదీ మ్యాజిక్ తో ఎవరి జాతకాలు తల్లకిందులవుతాయోనన్న ఆందోళన నేతల్లో వ్యక్తం అవుతుండగా, తమకు కొత్త అవకాశాలొస్తాయని నేతలు సంబరపడుతున్నారు.

మిగతా 2లో



దానం, కడియం ఇద్దరూ బీఆర్ఎస్ పార్టీనే..

పది మందికి క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాదరావు

ప్రజాస్వామ్యచరిత్రలో చీకటిరోజు కేటీఆర్

నాపై బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేయలేదు: దానం నాగేందర్

హైదరాబాద్, మహా

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లకు సంబంధించి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక తీర్పును వెలువరించారు. శాసన సభ్యులు దానం నాగేందర్, కడియం శ్రీహరిపై అనర్హత పిటిషన్లను డిస్మిస్ చేశారు. ఆ ఇద్దరూ పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని తీర్పులో పేర్కొన్నారు. ఇదే అంశంపై గురువారం దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో విచారణ ఉండటంతో సభాపతి ఒకరోజు ముందే నిర్ణయాన్ని వెల్లడించారు. దీంతో ఇప్పటివరకు పార్టీ ఫిరాయింపులు, ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మందికి స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. అనర్హత పిటిషన్‌పై స్పందించిన దానం నాగేందర్ : తనపై వచ్చిన అనర్హత పిటిషన్‌ను స్పీకర్ డిస్మిస్ చేసిన అనంతరం దానం నాగేందర్ స్పందించారు. బీజేపీ, బీఆర్ఎస్, కేటీఆర్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న జరిగిన బీఆర్ఎస్ఎల్పీ భేటీకి తనను ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కాలేదని కేసీఆర్‌కు ఇబ్బంది లేదని ఆయన వివరించారు. సీఎం పదవి పోయిందని కేటీఆర్‌కు చాలా ఇబ్బంది ఉందన్నారు. తనపై బీజేపీ ఎందుకు ఫిర్యాదు చేసిందని దానం నాగేందర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ , బీజేపీ ఒక్కటే అని ఆయన ఎద్దేవా చేశారు. ఎంపీగా ఓడిపోవడానికి కారణం బీజేపీ, బీఆర్ఎస్ అపవిత్ర కలయిక అని అన్నారు. తాను ఎంపీగా గెలిచి ఉంటే ఈ పంచాయతీ ఉండేది కాదన్నారు. తాను ఎక్కడా సభ్యత్వం తీసుకోలేదన్న ఆయన శాసనసభలోనూ ఎక్కడా విప్ జారీ కాలేదన్నారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఎక్కడ పని చేయలేదని వివరించారు.

స్పీకర్ తీర్పును స్వాగతిస్తున్నా...

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేసిన అనర్హత పిటిషన్ చట్టబద్ధం కాదని భావిస్తున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. పార్టీ ఫిరాయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలపై కేసీఆర్ ఎందుకు పిటిషన్ వేయలేదని ప్రశ్నించారు. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీల నేతలు ఎంత మందిని చేర్చుకున్నారో చెప్పాలన్నారు.

మిగతా 2లో

మూసీ పునరుజ్జీవాన్ని నిలిపివేయండి

సీఎం రేవంత్ రెడ్డికి మేధాపాట్కర్ లేఖ

మహా : మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్ (Stage1)కు సంబంధించిన ప్రాజెక్టు ప్రణాళికల ఆవిష్కరణను 13 మార్చి 2026న నిర్వహించకుండా నిలిపివేయాలని నేషనల్ అలయన్స్ ఆఫ్ పీపుల్స్ మూవ్‌మెంట్స్ ప్రతినిధి మేధా పాట్కర్ సూచించారు. ప్రజాస్వామ్యబద్ధంగా సంప్రదింపులు, సమగ్ర సమీక్ష, ప్రజా, పౌర సమాజ సంస్థల భాగస్వామ్యాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఆమె బుధవారం లేఖ రాశారు. 'మూసీ నది తీరప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల హక్కుల కోసం తెలంగాణ పౌర సమాజం ఐక్యంగా కలిసి ఏర్పాటు చేసిన

మిగతా 2లో

ఢిల్లీలో మావోయిస్టు అగ్రనేత గణపతి?

హోం మంత్రి అమిత్ షా సమక్షంలో లొంగిపోయే అవకాశం

టార్గెట్ కు దగ్గరగా కేంద్ర ప్రభుత్వం

ఢిల్లీ, మహా : దేశవ్యాప్తంగా మావోయిస్టు ఉద్యమాన్ని దశాబ్దాల పాటు నడిపించిన సిపిఐ (మావోయిస్టు) మాజీ ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి లొంగిపోతున్నట్లు వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో గణపతి లొంగిపోయే అవకాశం ఉందనే ప్రచారం ఢిల్లీలో జరుగుతోంది. దాదాపు 50 సంవత్సరాలకు పైగా మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గణపతి, 2018లో పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి నుండి తప్పుకున్నారు.

మిగతా 2లో



బీజేపీలో పదవుల బొనాంజా

- రాణిరుద్రమ సహా 27మంది అధికార ప్రతినిధులు
- సినిమా సెల్ కన్వీనర్ గా ఆమని, కో-కన్వీనర్ గా వైభవ్
- 27 విభాగాలకు కన్వీనర్లను ప్రకటించిన బీజేపీ చీఫ్

హైదరాబాద్, మహా: బీజేపీ ఒకేసారి పదవుల పండుగ చేసింది. రాష్ట్రకమిటీపై ఏర్పడ్డ అసంతృప్తిని తాజా కమిటీల ద్వారా తొలగించే ప్రయత్నం చేశారు. ఒకేసారి 27మందిని అధికారప్రతినిధులుగా నియమించడంతో పాటు 27 అనుబంధవిభాగాలకు కన్వీనర్లు, కోకన్వీనర్లను ప్రకటించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రాణి రుద్రమతో పాటు 27మందిని నియమించారు. సంగప్ప, పోరెడ్డి కిషోర్ రెడ్డి, కిషోర్ చారి, విఠల్, విజయసునితారెడ్డి, తాడూరి శ్రీనివాస్, కప్పర ప్రసాదరావు, చికోటి ప్రవీణ్, చెన్నమనేని వికాస్ రావు తదితరులున్నారు. అనుబంధ విభాగాల్లో సినిమా సెల్ కన్వీనర్ గా ఆమని, కోకన్వీనర్ గా వైభవ్, మీడియా సెల్ కన్వీనర్ గా కొప్పుల రాజశేఖర్ రెడ్డి, కోకన్వీనర్ గా డాక్టర్ రష్మి, రామక్రిష్ణ, ఎన్ ఆర్ ఐ సెల్ కన్వీనర్ గా సైదిరెడ్డిని నియమించారు.